పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

## 107. అల్ మాఊన్ సూరా పరిచయం

మక్కాలో అవతరించింది. 7 ఆయత్‌లు, ఒక రుకూ ఉన్నాయి. అల్లాహ్ ఆరాధన కోసం కాబా నిర్మించబడింది. కాని ఖురైష్ ప్రజలు విగ్రహారాధన చేసేవారు. కాబా గృహ నిర్మాణంలో మరో ఉద్దేశ్యం, అనాధలు, పేదలు, బాటసారులకు సహాయపడాలని. కాని దాని నిర్వాహకులు అనాధలకు ఏదయినా యిచ్చే బదులు వారిని కాబా నుండి బయటికి గెంటివేసేవారు. కనుక ఖురైష్‌లు కాబా నిర్వాహకులుగా ముతవల్లీలుగా ఉండతగనివారు.

ఖురైష్ సర్దారు అబూలహబ్ కాబాకు ముతవల్లీ, విగ్రహారాధకుడు. అనాధలను గెంటివేసేవాడు. కాబట్టి విగ్రహారాధకుల నుండి ఈ హోదా లాక్కుని ముసల్మానులకు అప్పగించాలని అల్లాహ్ కోరుతున్నాడు. ముసల్మానులు కాబాకు ముతవల్లీలు అయినట్లయితే అల్లాహ్‌ను మాత్రమే ఆరాధిస్తారు. ఇంకా ఈ గృహం నుండి అనాధలు, పేదలకు సహాయం చేస్తారు.

## 107. సూర అల్ మాఊన్

**ఆయత్‌లు** : 7 **అవతరణ : మక్కాలో**

పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

(1) పరలోక శిక్షను త్రోసిపుచ్చే వ్యక్తిని చూశావా? (2) అనాధను గెంటివేసే వ్యక్తి అతడే. (3) ఇంకా పేదలకు అన్నం పెట్టమని ఇతరులను ప్రోత్సహించడు. (4) ఇక నమాజు చేసే ఆ వ్యక్తులకు మూడుతుంది. (5) వారు తమ నమాజు ప్రాముఖ్యతను విస్మరించినవారు. (6) ప్రదర్శనాబుద్ధి కలవారు. (7) అవసరానికి పనికి వచ్చే మామూలు వస్తువులు కూడా ఇతరులకు ఇవ్వనివారు.

آیاتها 7 — سورة الماعون مكية 107 — ركوعها 1

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

اَرَءَيۡتَ الَّذِىۡ يُكَذِّبُ بِالدِّيۡنِؕ ﴿1﴾
فَذٰلِكَ الَّذِىۡ يَدُعُّ الۡيَتِيۡمَۙ ﴿2﴾
وَلَا يَحُضُّ عَلٰى طَعَامِ الۡمِسۡكِيۡنِؕ ﴿3﴾
فَوَيۡلٌ لِّلۡمُصَلِّيۡنَۙ ﴿4﴾
الَّذِيۡنَ هُمۡ عَنۡ صَلَاتِهِمۡ سَاهُوۡنَۙ ﴿5﴾
الَّذِيۡنَ هُمۡ يُرَآءُوۡنَۙ ﴿6﴾
وَيَمۡنَعُوۡنَ الۡمَاعُوۡنَ ﴿7﴾ ع 1 7 32

1 – 7 వాక్యాలు

నమాజు చేసే వారిని (నమాజీలను) మానవ సేవకు పురికొల్పేదే, మానవుల పట్ల సానుభూతి పరునిగా చేసేదే నిజమయిన నమాజ్. నమాజీ అంటే మానవుల సానుభూతిపరుడు. మానవుల శ్రేయోభిలాషి. నమాజ్ అయితే చేస్తాడు. కాని మానవుల పట్ల సానుభూతి చూపని, మానవుల పట్ల మంచిగా ప్రవర్తించని వ్యక్తి నమాజు సరయింది కాదు. ముష్రికులు మునాఫిక్‌ల (కపటుల) నమాజ్ ఎలాంటిదంటే, వారిని మామూలు అవసరానికి పనికివచ్చే వస్తువును అడిగినప్పుడు మా దగ్గర లేదు అంటారు. అంటే వారి మనస్సుల్లో కాస్తంత అయినా సానుభూతి లేదు కాబట్టి వారి నమాజ్ నిష్ప్రయోజనకరం.

ఈనాడు నమాజ్ చేస్తున్నవారు ఆలోచించాలి. వారి హృదయాల్లో తమ తల్లిదండ్రులు, సోదరులు, సోదరీమణులు, బంధువుల పట్ల సానుభూతి ఉందా? ఇతర మానవుల పట్ల వారి హృదయాల్లో సానుభూతి, శ్రేయోభిలాష ఉన్నాయా? లేవా? అవి లేని మన నమాజ్ సక్రమం కాదనీ, అటువంటి నమాజ్ నరకాగ్ని నుండి కాపాడజాలదనీ గ్రహించాలి.